నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

బుధవారం 4 అక్టోబర్ 2023 | NALGONDA | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 4, 2023 | | PAGES





ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్‌లో ఫుల్ జోష్ కనిపిస్తున్నది. ఎన్నికలెప్పుడొచ్చినా సిద్ధమేనంటూ కదన కుతుహలంతో ముందుకు సాగుతున్నది. ఓ వైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళుతూనే మరోవైపు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నది. కాంగ్రెస్, బీజేపీ లాంటి విపక్షాలు తేల్చుకోలేని గందరగోళ పరిస్థితుల్లో ఉండగా ఆ పార్టీల శ్రేణులు తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇదే సమయంలో సీఎం కేసీఆర్ సర్కారు చేస్తున్న అభివృద్ధితో పాటు బీఆర్ఎస్ అనుసరిస్తున్న స్పష్టమైన వ్యూహం ఇతర పార్టీ శ్రేణులను ఆలోచింపచేస్తున్నది. దీంతో పెద్ద సంఖ్యలో నిత్యం బీఆర్ఎస్‌లోకి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. వీటికి తోడు గత వారం రోజులుగా జిల్లాలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల పర్యటనలు గులాబీ శ్రేణుల్లో మరింత ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సక్సెస్ చేయడం విశేషం. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉద్ధండులుగా చెప్పుకునే నేతలంతా 60 ఏండ్లుగా జిల్లాకు చేసిందేమీ లేదని, ఇక ముందు కూడా వాళ్లతో ఒరిగేదేమీ లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారుతోనే నల్లగొండ అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ లెక్కలతో వివరించారు. అభివృద్ధి కొనసాగాలన్నా, మరింత మెరుగైన కార్యక్రమాలు జరుగాలన్నా బీఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమని ప్రజలకు స్పష్టం చేశారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)*

# బీఆర్ఎస్‌లో ఎన్నికల జోష్

## మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పర్యటనలతో సమరోత్సాహం

5లో..

- నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల జాతర
- నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఎమ్మెల్యేలు
- పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల నుంచి వలసలు
- కదన కుతూహలంతో గులాబీ శ్రేణులు
- ఎన్నికలెప్పుడొచ్చినా సై అంటున్న బీఆర్ఎస్
- అభ్యర్థుల వెతుకులాటలో విపక్షాలు, ఆయా పార్టీల శ్రేణుల్లో నైరాశ్యం





మధ్య పేజీల్లో..

# ఆడబిడ్డలకు సర్కారు సారె

- బతుకమ్మ పండుగకు కానుకగా చీరెలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- వివిధ రకాల రంగులు.. 250 డిజైన్లతో చీరెలు సిద్ధం
- నలగొండ జిల్లాలో 5.61 లక్షలు, సూర్యాపేట జిల్లాలో 3,98 లక్షల మందికి పంపిణీ
- ఇప్పటికే జిల్లాకు చేరిన శారీస్
- మండల కేంద్రాలకు తరలించిన అధికారులు
- నేడు ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బీఆర్ఎస్ సర్కారు గౌరవిస్తున్నది. స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగను గుర్తించి వైభవంగా నిర్వహిస్తున్నది. పండుగకు కానుకగా ఆడబిడ్డలకు ఏటా బతుకమ్మను చీరెలను పంపిణీ చేస్తున్నది. రకరకాల రంగులు, 250 విభిన్న డిజైన్లతో నాణ్యత గల చీరెలను అందిస్తున్నది. ఈ సారి నల్లగొండ జిల్లాలో 5.61 లక్షలు, సూర్యాపేట జిల్లాలో 3,98 లక్షల చీరెలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాకు 5.2 లక్షల చీరెలు, సూర్యాపేటకు మొత్తం చేరాయి. ముందస్తుగా మంగళ వారం కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు చీరెల పంపిణీ ప్రారంభించగా నేడు అధికారంగా అన్ని చోట్లా జరుగ నున్నాయి. 18 ఏండ్లు నిండిన పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం 2017 నుంచి బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నది. చీరెల నాణ్యత, రంగులు, డిజైన్లలో మార్పులకు ఎప్పటికప్పుడు మహిళల అభిప్రాయాలు తీసుకొని నేత కార్మికులకు ఆర్డర్లు ఇస్తున్నది. ఈ సారి మరింత మెరుగైన చీరెలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

*– రామగిరి, అక్టోబర్ 3*

# చేరికల జోరు



కేతేపల్లి : కొత్తపేటలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

8లో..

బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. మంగళ వారం చందంపేట మండలం బండమీదితండా, పెద్ద అడిశర్లపల్లి మండలం గడ్డమీదితండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వేములపల్లి మండల కేంద్రంతోపాటు మొల్కపట్నానికి చెందిన పలువురు కాంగ్రెస్, సీపీఎం నుంచి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడ, కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

*– చందంపేట/ పెద్దఅడిశర్లపల్లి/ వేములపల్లి/నార్కట్‌పల్లి/కేతేపల్లి, అక్టోబర్ 3*

## చండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం సిద్ధం

### నేడు ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

7లో..

ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ చండూరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేశారు. ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా అధికారులు కార్యాలయాన్ని సిద్ధం చేశారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక చండూరు, మునుగోడు, గట్టుపల్, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు రెవెన్యూ డివిజన్ సేవలు చేరువ కానున్నాయి.

*– చండూరు, అక్టోబర్ 3*

